www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023
5
ఏలూరు



ముదినేపల్లిలో వర్షం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండల కేంద్రమైన ముదినేపల్లిలో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎండలు తారెత్తంచాయి. ఉదయం నుంచి దంచి కొట్టిన ఎండ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఆకాశం మేఘావతమై కారుమబ్బులు కమ్ముకొని భీకర గాలులతో వర్షం ప్రారంభమైంది. అరగంట పాటు కురిసిన వర్షానికి ముదినేపల్లిలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. పోలీస్‌స్టేషన్ బజార్‌తో పాటు గ్రామంలోనే పల్లపు ప్రాంతాలు, పలుకాలనీలు వర్షపు నీటితో నిండిపోయాయి. అసలే గుంతల రోడ్లతో ఇక్కట్లు పడుతున్న వాహనదారులు వర్షానికి గోతులు కనబడక వాహనదారులు అవస్థలు పడ్డారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన చేలల్లో ఇప్పుడిప్పుడే రైతులు తిరిగి విత్తనాలు వెదజల్లుతున్నారు.



జెండావందనం అనంతరం సెల్యూట్ చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విశ్వరూప్, కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఎస్‌పి ప్రశాంతి



జాతీయయోధ్యమ నాయకుల వేషధారణలో చిన్నారులు

23వేల ఇళ్లు పూర్తి

2025కు 'పోలవరం' ద్వారా నీళ్లు

రైతులకు రూ.1.16 కోట్ల పంట నష్టపరిహారం

జగనన్న సురక్షలో 3.89 లక్షల ధృవపత్రాలు అందజేత

పోలవరం నిర్వాసితులకు 32 కాలనీలు

స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన, విద్యార్థుల నృత్యాలు

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు



చిన్నారుల నృత్య ప్రదర్శన

ఏలూరు - ప్రజాశక్తి ప్రతినిధి

జగనన్న హౌసింగ్ స్కీమ్‌లో 1,15,488 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందించామని, వాటిలో 23,181 ఇళ్లు పూర్తయ్యాయని రాష్ట్ర రవాణాశాఖ, జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో విశ్వరూప్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాప్రగతిపై మంత్రి ప్రసంగిస్తూ ఇంటిస్థలాల కోసం ప్రభుత్వం రూ.524 కోట్లు ఖర్చు చేసిందని, 1221 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, 98,874 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశామని వివరించారు. మిగిలిన ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకూ రూ.633 కోట్లు ఖర్చుచేశామని చెప్పారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతిహామీని నెరవేర్చడంతోపాటు, మేనిఫెస్టోలో లేని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చామన్నారు. విద్య, వైద్యరంగాలలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా మూడు లక్షల 90 వేల ధృవపత్రాలు అందించామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా 16.65 లక్షల పౌరసేవలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా 33,566 ఫిర్యాదులు అందగా 96 శాతం పరిష్కరించామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద జిల్లాలో రెండు లక్షల 66 వేల 295 మందికి ప్రతినెలా రూ.63.85 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి 32 వేల డ్వాక్రా సంఘాలకు రూ.1,952 కోట్లు రుణాలుగా అందించామన్నారు. వైఎస్ఆర్ ఆసరా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి, విద్యా కనుక, నాడు-నేడు వంటి పథకాలను అందిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ బడుగు వికాసం ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలకు 244 క్లయిములకు రూ.19 కోట్లు ప్రోత్సాహకాలు అందించామని తెలిపారు. 434 వైఎస్ఆర్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలకు శాశ్వత భవనాలు మంజూరు చేశామని, రూ.13 కోట్లతో 54 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు రూ.1,523 కోట్లతో 32 కాలనీలు నిర్మిస్తున్నామన్నారు. గిరిజన సంక్షేమంలో భాగంగా విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కార్యక్రమాలకు ప్రాధాన్యతిస్తున్నట్లు చెప్పారు. 15 పిహెచ్‌సిలు, రెండు సిహెచ్‌సిలు, 44 హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా వైద్య సేవలందిస్తున్నామని, 86 మంది గిరిజన యువతకు పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు శిక్షణ అందించామని వివరించారు. రైతు భరోసాలో రూ.412 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రైతు భరోసాకేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందిస్తున్నామన్నారు. జల జీవన్ మిషన్‌లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు అందిస్తున్నామన్నారు. ఉపాధి హామీలో 111 లక్షల పనిదినాలు కల్పించి రూ.275 కోట్లు వేతనాలుగా చెల్లించామన్నారు.



ఉత్తమ పురస్కారం అందుకుంటున్న డిపిఆర్‌ఒ రామచంద్రరావు

2025 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఇటీవల గోదావరి వరదల కారణంగా ముంపు మండలాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, జిల్లా అధికారులు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని మంత్రి అభినందించారు. దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసేందుకు మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ తన సందేశంలో పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది జిల్లా అధికారులకు, వివిధ శాఖలకు చెందిన 128 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్‌పి డి.మేరీప్రశాంతి, జెసి బి.లావణ్య వేణి, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్ర దామా, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిఆర్‌ఒ మూర్తి, ఆర్‌డిఒ కె.పెంచెల కిశోర్, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, డిసిహెచ్‌ఎస్ ఎవిఆర్.మోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వివిధ శాఖల అభివృద్ధిపై ప్రదర్శించిన శకటాలు అందరినీ అలరించాయి. జిల్లా విద్యాశాఖ ప్రదర్శించిన శకటానికి మొదటిస్థానం దక్కగా 25వేల నగదు, ప్రశంసాపత్రం అందించారు. రెండోస్థానంలో గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యానికి సంబంధించిన శకటం నిలవగా 15వేల నగదు, మూడో స్థానంలో దిశ రక్షణ సిబ్బందితో రూపొందించిన శకటం నిలవగా రూ.పది వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందించారు. వివిధ స్కూల్స్‌కు సంబంధించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన అలరించాయి.

బిజెపి విధానాలు దేశ సమైక్యతకు ముప్పు

కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యాన ఏలూరులో ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని కాపాడుకుందామని మోడీ కో హటావో.. దేశ్‌కో బచావో నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ, నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం, మతసామరస్యం,లౌకిక తత్వం వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎస్‌విడి.ప్రసాద్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.రంగనాథ్, ఎఐటియుసి జిల్లా నాయకులు కె.కృష్ణమాచార్యులు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మత ఘర్షణలు పెరిగి దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో జరిగిన ఘోరాలను ప్రపంచం అంతా చూసి నివ్వెరపోయారని చెప్పారు. మరోవైపు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటీచేసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలున్నాయని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. దేశంలో కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక ప్రజలపై భారాలు వేస్తోందని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బి.సోమయ్య, కె.విజయలక్ష్మి, పి.కన్నబాబు, వి.సాయిబాబా, బి.జగన్నాథం, పి.పెంటయ్య, బుగ్గల ప్రభాకర్, అప్పారావు, రమణ, వీరభద్రం, నాని, జి.గోపి, క్రాంతి, త్రినాథ్, శ్రీను, భాస్కర్‌రావు, విజయ్, కొండ, కళ్యాణ్, జోగి నాగేశ్వరరావు, పుప్పాల శ్రీనివాసరావు, గేదెల నాగేశ్వరరావు, సిహెచ్.కూర్మారావు పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో 18 మందికి ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

జిల్లాలో ఉత్తమ సేవలందించిన 18 మంది పోలీసు అధికారులు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రశంసాపత్రాలు పొందారు. ఏలూరు దిశా పోలీస్ స్టేషన్ సిఐ కె.ఇంద్రశ్రీనివాసరావు, నిడమర్రు సిఐ ఎన్‌వి.సుభాష్, జంగారెడ్డిగూడెం సిఐ పి.రాజేష్, పెదపాడు ఎస్ఐ సిహెచ్.కృష్ణ, పోలవరం ఎస్ఐ పవన్‌కుమార్, ఎఆర్ ఆర్ఎస్ఐ కె.వెంకటేష్, జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న జి.శేఖర్ బాబు, సిసిఎస్ ఎస్ఐ రాజకుమార్, ట్రాఫిక్ ఎఎస్ఐ జి.దిలీప్ కుమార్, డిసిఆర్‌బి హెడ్ కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్, చేబ్రోలు హెడ్‌కానిస్టేబుల్ కె.నాగరాజు, చాట్రాయి హెడ్‌కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు, చింతలపూడి కానిస్టేబుల్ కె.శివాజీ, బుట్టాయగూడెం కానిస్టేబుల్ బాలకృష్ణ, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఎన్ఎస్ విభాగంలో పనిచేస్తున్న పివి.రమణారావు, ఎఆర్ లైన్స్ కార్పెంటర్, హోంగార్డు కృష్ణ గణేష్, చేబ్రోలు ఎస్ఐ కె.స్వామి ప్రశంసాపత్రాలు పొందారు. వీరికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్‌పి మేరీప్రశాంతి ప్రతిభా పురస్కారాలను అందించారు.

ఉత్సాహభరితంగా 'హై టీ'

ప్రజాశక్తి - ఏలూరు

భవిష్యత్తులోనూ అధికారులందరూ కలిసిమెలిసి పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 'హై టీ' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని కలెక్టర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధికారుల్లో మంచి టీం స్పిరిట్ ఉందని, వరదలు వంటి విపత్తు సమయాల్లో సమన్వయం, అంకితభావంతో పనిచేశారన్నారు. అదే దృక్పథంతో భవిష్యత్తులోనూ జిల్లాను అభివృద్ధి దిశలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'హౌసీ', తదితర పోటీలలో అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'హౌసీ'లో జెసి బి.లావణ్య వేణి, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరావు, ఎవిఆర్.మోహన్, ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల్‌కిషోర్ విజేతలుగా నిలిచారు. వారికి డిఐజి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో జిల్లా అధికారులు సరదాగా, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు, పురుషులకు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి డి.మేరీప్రశాంతి, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, డిఎఫ్ఒ రవీంద్రదామా, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి మూర్తి, ఆర్‌డిఒ ఝాన్సీరాణి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మునిసిపల్ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలసానిపల్లి 12వ వార్డు బరిలో ముగ్గురు

ప్రజాశక్తి - భీమడోలు

పొలసానిపల్లి 12వ వార్డుసభ్యుని ఉపఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిందని స్టేజ్-1 ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల్లో ముగ్గురు పోటీలో నిలిచారన్నారు. పోటీలో ఉన్న గారపాటి రాజుకు ప్రెషర్ కుక్కర్, పాముల ధనలక్ష్మికి గౌను, బద్దాని ప్రసాద్‌కు స్టూల్ గుర్తులు కేటాయించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈనెల 19న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారి చెప్పారు.



చెస్ క్రీడాకారులకు ఆర్థికసాయం అందిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీ

చదరంగంతో సామాజిక సమయస్ఫూర్తి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

చదరంగం భావి జీవిత అభ్యున్నతికి సామాజిక సమయస్ఫూర్తిని అందిస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 43వ డివిజన్‌కు చెందిన పచ్చుల సుకుమార్, విజయలక్ష్మి దంపతుల పెద్దకుమార్తె పచ్చుల సుచిత్ర క్రిస్టీ (8వ తరగతి), చిన్న కుమార్తె పచ్చుల బబ్లీబాల (7వ తరగతి) చదరంగంలో అత్యుత్తమ ప్రతిభ చాటారు. చిన్నవయస్సులోనే ప్రత్యర్థులకు అంతుచిక్కని రీతిలో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ అనేక విజయాలు సాధించారు. సుచిత్ర క్రిస్టీ జిల్లాస్థాయిలో ఏడుసార్లు ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో పలుమార్లు టాప్ 10 లో నిలిచింది. బబ్లీబాల జిల్లాస్థాయిలో మూడుసార్లు ప్రథమ స్థానం సాధించింది. క్రిస్టీ జాతీయస్థాయి పోటీలకు, బబ్లీబాల రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు ఈ ఏడాది మే 15న ఎంఎల్ఎ ఆళ్ల నాని గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 43వ డివిజన్‌కు వచ్చినక సందర్భంలో వారు సాధించిన పతకాలు, ప్రశంసాపత్రాలను ఆళ్ల నానికి చూపించి జాతీయ స్థాయిలో పోటీలకు సన్నద్ధమవ్వాలనే తమ ఆకాంక్షలను ఆయనకు తెలిపారు. చదరంగం శిక్షణ అత్యంత వ్యయప్రయాసలతో కూడుకున్నదని, తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనందించాలని తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు స్పందించిన నాని వారికి చదరంగం శిక్షణ నిమిత్తం లక్ష రూపాయలు అందజేశారు. వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ క్రమంలో పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆళ్ల నాని తరపున డాక్టర్ దిరిశాల వరప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీప్రసాద్, డిప్యూటీ మేయర్ సుధీర్‌బాబు, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, పలువురు కార్పొరేటర్ల ద్వారా ఆ బాలికలకు లక్ష రూపాయల నగదును అందజేశారు. తమ బిడ్డల ప్రతిభను గుర్తించి చేయూతనందించిన ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపారు

లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

స్వాతంత్ర్య వేడుకల్లో వక్తల పిలుపు - సిపిఎం, వివిధ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యాన జిల్లావ్యాప్తంగా నిర్వహణ



ఏలూరులో..

ప్రజాశక్తి - ఏలూరు

లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనమిచ్చే నివాళి అని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరులోని సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని కిషోర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుబావులు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, సుభాష్ చంద్రబోస్, పుచ్చలపల్లి సుందరయ్య, లక్ష్మీ సెగల్ వంటి యోధాని యోధులు ఉన్నారని తెలిపారు. వారంతా దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు సిద్ధించే సోషలిస్టు వ్యవస్థ రావాలని కోరుకున్నారని, కానీ ప్రజల మధ్య అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి వంటి మతోన్మాద శక్తులు హిందూ, ముస్లిము, క్రైస్తవులు అంటూ ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయ స్వార్థం కోసం దేశభక్తి పేరు చెబుతూ, దేశంలో దళితులు, గిరిజనులు, క్రైస్తవుల, ముస్లిము మహిళల పట్ల అమానుషంగా మతోన్మాద శక్తులు ప్రవర్తిస్తున్నాయన్నారు. దేశంలో మతోన్మాద శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.సోమయ్య, కె.రామాంజనేయులు, వివిఎస్.ప్రసాద్, వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, జెవివి నాయకులు ఎస్ఎన్.రమేష్, ఐద్వా నాయకులు పి.హైమావతి, వి.శైలజ పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా కార్యాలయంలో..

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం నేటి భారతీయుల కర్తవ్యమని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు అన్నారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాల వల్ల దేశ రాజ్యాంగానికి ప్రమాదం ముంచుకొచ్చిందని, రక్షించుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. మణిపూర్ మారణ హోమం, 370 ఆర్టికల్ రద్దు, చట్టాల స్థానంలో లేబర్ కోడ్లు తీసుకురావడం, రాష్ట్రాల హక్కులు హరించడం, రాజ్యాంగ వ్యవస్థలను తమకు అనుకూలంగా మార్చుకుని దుర్వినియోగం చేయడం, మహిళలు, మైనారిటీలు, దళిత, గిరిజనులపై దాడులు సర్వసాధారణమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం ఐక్యంగా ఉండాలంటే బిజెపిని తరిమికొట్టాలని ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కె.విజయలక్ష్మి, కె.పోచమ్మ, వి.సాయిబాబు, సురేష్ పాల్గొన్నారు

ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం ఆశ్వర్యంలో..

ఏలూరు : దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయుల ఆశయాలను సదా గమనంలో ఉంచుకుని దేశ ఐక్యతను కాపాడుకోవడానికి ప్రతిఒక్కరు పాటుపడాలని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం నిర్వాహక కమిటీ సభ్యులు రత్నాకర్‌రావు అన్నారు. పవర్‌పేటలోని అన్నే భవనం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జాతీయ జెండాను రత్నాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎవిఆర్ విజ్ఞానకేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు స్వాగతం పలికి అధ్యక్షత వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం రత్నాకర్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలకు స్వేచ్ఛ అంశంలో భారతీయ స్థానం ప్రతిఏటా దిగజారుతోందని, జీవన విధానంలోనూ వెనుకబాటు కనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిపై దాడులు, దౌర్జన్యాలు సాగుతున్నా స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో ప్రశ్నించడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ లెక్చరర్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను, ఆస్తులను, జీవితాలను ఫణంగా పెట్టి పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పి కిషోర్, కె.శ్రీనివాస్, విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు పి.హైమావతి, కె.రాజ్యలక్ష్మి,



నిడమర్రులో..

జి.రవీంద్ర, పి.ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు వివివి.ప్రసాద్, జి.గోపి, ఎం.ఇసాక్, హెలాపురి బాలోత్సవం ట్యూషన్ సెంటర్స్ విద్యార్థులు పాల్గొన్నారు

నూజివీడు : సిపిఎం నూజివీడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఏలినేని దుర్గారావు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జి.రాజు, ఐద్వా, ఐలు నాయకురాలు నండూరి పద్మాంజలి, నూజివీడు సెల్ ఫోన్ షాపుల యూనియన్ నాయకులు సతీష్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

నిడమర్రు : సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భువనపల్లి, నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో వ్యిఆర్ఎల సంఘం నాయకులు ఎస్.మోహన్‌రావు, కోన శ్రీనివాసరావు, సత్యనారాయణ, హరి కుమారి, వెలగలేటి మోహన్, కంచం వరప్రసాద్, ఎం.బాపిరాజు, దేవుని విజయలక్ష్మి, తులసీరామ్, వానపల్లి శేషగిరి పాల్గొన్నారు.

చాట్రాయి : మండల కేంద్రం చాట్రాయిలో సిపిఎం మండల కార్యదర్శి పి.భాస్కరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలవరంలో పార్టీ నాయకులు చాగంటి రాజారావు జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద రిటైర్డ్ సైనికుడు బి.సాల్మన్‌రాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంకోసం కమ్యూనిస్టులు మాత్రమే పోరాడుతున్నారన్నారు. స్వతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం లేని వ్యక్తులు దేశాన్ని పాలిస్తూ దేశభక్తి కోసం మాట్లాడుతుంటే ఎంతో ఆవేదన చెందాల్సి వస్తుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ దేశంలో మతతత్వ పార్టీలను పారదోలి సమైక్యవాదులను గద్దినెక్కించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎన్‌వి.అప్పారావు, సీతారామయ్య, కొండల రావు, ఐద్వా మండల కార్యదర్శి నెలటూరి నిర్మల, భగత్ సింగ్, సుందరయ్య కాలనీ నాయకులు కెచ్చల రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : బుట్టాయగూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు నాగేశ్వరరావు, మొడియం నాగమణి, గిరిజనులు పాల్గొన్నారు.

చింతలపూడి : పదేళ్లుగా దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టి బిజెపి పాలన సాగిస్తుందని సిపిఎం చింతలపూడి కార్యదర్శి ఎస్.సూర్యకుమార్ అన్నారు. డిఎన్.రావుపేట చర్చి ప్రాంగణంలో రెవఫా భానుప్రసాద్ జెండా ఆవిష్కరించారు.

కలిదిండి : ప్రజా సంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో కలిదిండి ప్రధాన సెంటర్‌లోని రిక్షాస్టాండ్ వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్.మహంకాళిరావు జాతీయజెండా ఎగురవేశారు. దండుబోయిన త్రిమూర్తులు, బిల్డింగ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పోతురాజు బాలాజీ, పరసా రాజేష్, అక్బర్, జాఫర్ వలీ, పి.గోపి, గూడవల్లి శ్రీనివాసరావు, దాసు, రిక్షా, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని వణుదుర్రు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : నూజివీడు పట్టణంలో సిపిఎం కార్యాలయం వద్ద, 10, 15, 21వ వార్డుల్లో సిపిఎం నేతలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం నేత జివిఎస్.రాజు మాట్లాడుతూ ఎందరో మహనుబావుల త్యాగ త్యాగఫలం స్వాతంత్ర్యం అని అన్నారు. ప్రతిఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్ఆర్.హనుమాన్లు, మల్లేశ్వరరావు, కేశవ, శోభనాద్రి, పి.కమల, ఎన్.పద్మాంజలి, ఇ.దుర్గారావు పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో..

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. పలు చోట్ల పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ జెండా ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సంపాదించుకున్నామని పలువురు తెలిపారు. వారి త్యాగాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలియజేశారు.

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని 16 గ్రామ పంచాయతీల ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ జి.రాణీ, ఇఒపిఆర్‌డి బిఎ సత్యనారాయణ, సూపరిటెండెంట్ కె.సాయిరామ్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సన్నీరాజన్ పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో దాసరిసుధ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం.కుటుంబరావు, సచివాలయం నందు సర్పంచి కె.విజయలక్ష్మి జాతీయ జెండా ఎగర వేశారు.

ఆగిరిపల్లి: ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి జి.అనూష, ఎలిజబెత్ చిల్డ్రన్ హోం నందు తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, పోలీసుస్టేషన్, ఆటో స్టాండ్ నందు ఎస్ఐ ఎన్.చంటిబాబు, మెయిన్ సెంటర్‌లో గల పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాల వద్ద జె.చంద్రమౌళీశ్వరరావు, పిహెచ్‌సి వైద్యులు జె.జగన్మోహనరావు, వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం నందు ఎపిఎం బి.రామకృష్ణ, వేదపాఠశాల నందు కార్యదర్శి ఎస్.శర్మ, జడ్‌పిహెచ్ స్కూల్ నందు విద్యా కమిటీ ఛైర్మన్ పి.రాంబాబు, ఆగిరిపల్లి సచివాలయం నందు సర్పంచి లక్ష్మీ విక్టర్‌బాబులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తోటపల్లి హీల్ ప్యారడైజ్ స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీ, పారిశ్రామికవేత్త గోకరాజు గంగరాజు పాల్గొన్నారు.

భీమడోలు: ఎంపిపి కనుమాల రామయ్య, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, భీమడోలు పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరరావు, భీమడోలు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచిల ఛాంబర్ అధ్యక్షురాలు పి.సునీత మాన్సింగ్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వీరితో పాటు పలు ప్రభుత్వ, ఇతర కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చాట్రాయి: మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి లంక నిర్మల జాతీయ జెండాను ఆవిష్కరించారు. చాట్రాయి మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కెసిహెచ్ స్వామి, పిహెచ్‌సిలో ఎంపిపి లంక నిర్మల, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ విశ్వనాథరావు, చాట్రాయి పంచాయతీ సచివాలయంలో సర్పంచి దామెర ఉష, పర్వతాపురంలో సర్పంచి మిద్దె శివరామకృష్ణ, పోలవరంలో జడ్‌పిటిసి సభ్యురాలు చెలికాని అనూష జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.దుర్గాప్రసాద్, వైద్యాధికారి విజయలక్ష్మి, ఇఒపిఆర్‌డి ఎం.నాగరాజు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ద్వారకాతిరుమల ఎంఆర్ఒ కార్యాలయం, స్థానిక పంచాయతీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక అంగన్‌వాడీకేంద్రం, శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం నందు జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు, జెడ్‌పిటిసి చిగురుపల్లి శామ్యూల్ పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు చేబ్రోలు బాలసరస్వతి గ్రంథాలయంలో సర్పంచి సునీత, ఉంగుటూరు తహశీల్దారు ఎవి రమణారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శ్రీలక్ష్మి, జనసేన కార్యాలయంలో పత్సమట్ల ధర్మరాజు, చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కె.స్వామి, నారాయణపురం ప్రిజమ్ జాన్సన్ టైల్స్ పరిశ్రమలో ఈశ్వర్, నారాయణపురం, ఉంగుటూరు, తిమ్మయ్యపాలెం, గోపీనాథపట్నంలో సర్పంచిలు అలకనంద, బండారు సింధు, సింహాద్రి శ్రీదేవి, పి.విష్ణుమూర్తిలు పాల్గొన్నారు. నారాయణపురం సర్పంచి అలకనంద ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్, విశ్రాంత సైనికులను సత్కరించారు.

ఏలూరు టౌన్: ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగాలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సచివాలయ సిబ్బందికి మేయర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, ఎన్.సుధీర్ బాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా ట్రైనీ ఐఎఎస్ తిరుమని శ్రీపూజ, ఎన్.రాధా పాల్గొన్నారు.

నగరపాలకసంస్థ కార్యాలయ ఆవరణంలోని మెప్మా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెదపాడు: తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.విజయ్ కుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గీతిక, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ బాబు, కోదండ రాము, డివై తహశీల్దార్ నాగరాజు సిబ్బంది, పెదపాడు మండలం ఎంఇఒ1 నరసింహమూర్తి, ఎంఇఒ2 రమణ, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మూర్తి, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, మండల అధ్యక్షుడు కె.నటరాజ్ దాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు సేవాదళ్ గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. జాతీయ జెండాను దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి ఆవిష్కరించారు. స్థానిక నగరపాలకసంస్థ


ముదినేపల్లిలో..

వెహికల్ డిపోలో నగరపాలకసంస్థ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇనపనూరి కేదారేశ్వరి జగదీష్, జుజ్జువరపు విజయనిర్మల రమేష్ పాల్గొన్నారు.

పోలవరం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, డిఎస్‌పి కార్యాలయం, పోలీస్ స్టేషన్, అటవీశాఖ, పోలవరం, గూటాల, ఎల్ఎన్‌డి పేట, ప్రగడపల్లి, ఇటుకలకోట, జిల్లెల్లగూడెం, పట్టిసీమ, కొత్త పట్టిసీమ, చేగొండపల్లి, కొండ్రుకోట, వింజరం పంచాయతీలలో, పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గూటాల జిల్లా పరిషత్ హై స్కూల్, పోలవరం ప్రెస్ క్లబ్ ఆవిష్కరించారు.

కలిదిండి: మండలంలోని కోరుకొల్లు, కలిదిండి పిహెచ్‌సి వద్ద ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. మెడికల్ క్యాంపులను ప్రారంభించారు. ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు, జెడ్‌పిటిసి బొర్రా సత్యవతి, సర్పంచిలు ఎం.మారుతీ ప్రసన్న, బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంపిటిసిలు నీలి సుమన్, సిహెచ్ శిరీష పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు, శ్రీసుగుణ జూనియర్, ఛైర్మన్ కారి రాజమణి జెండా ఎగురవేశారు. జాబ్ మేళాలో సెలక్ట్ అయిన 12 మందిని అభినందించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముదినేపల్లి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, ఎపియుడబ్ల్యుజె స్తూపం వద్ద ఎంపిపి ఆర్.సత్యనారాయణ, తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల తహశీల్దార్ కె.శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ డి.వెంకటకుమార్ జెండాను ఎగురవేశారు. సచివాలయం, ఎస్‌సి, బిసి ప్రభుత్వ వసతి గృహాలు, గ్రామంలోని అన్నీ పాఠశాలల వద్ద సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ జెండను ఎగురవేయగా, స్థానిక గ్రంథాలయం వద్ద జడ్‌పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ జెండాను అవిష్కరించారు. స్వామ్ ఐటిఐ వద్ద ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ, అన్ని ప్రభుత్వ, ప్రైయివేటు స్కూళ్ల వద్ద ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ జెండాను ఎగురవేశారు.

విద్యార్థులు భారీ ర్యాలీ..

స్థానిక ఇండోసాక్సన్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అన్నవరం రోడ్డులోని స్కూల్ వద్ద నుంచి బస్టాండ్ వరకూ విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా భారతమాతకి జై అంటూ విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపల్ ఎంజె జార్జి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలపూడి: ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి రాంబాబు, కోర్టు అవరణయందు జూనియర్ సివిల్ జడ్జి సురేష్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎయంసి మార్కెట్ యార్డు నందు జగ్గవరపు జానకీరెడ్డి, చింతలపూడి పోలీస్ స్టేషన్ వద్ద సిఐ మల్లేశ్వరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగడవరం నందు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఎస్.రవికుమార్ జెండా ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ ప్రగడవరం సభ్యులు వేమారెడ్డి మాస్టారు రూ.5వేలు, వెంకటేశ్వర్ రెడ్డి, విలాసకుమారి దంపతులు రూ.5వేలుతో పాఠశాలకు క్రీడా మెటీరియల్ అందజేశారు. మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ జె.విద్యాసాగర్ 2022-23 సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి వెయ్యా నూటపదహారు అందజేశారు. యర్రగుంటపల్లి గ్రామంలో కెనరబ్యాంక్ మేనేజర్ రాజు, కంప్యూటర్ కండ్రికగూడెం శ్రీను విద్యార్థులకు రూ.5వేలు విలువగల స్పోర్ట్స్ కిట్ అందజేశారు.

శంకుచక్రపురం విద్యుత్ ఉపకేంద్రం వద్ద విద్యుత్ డిఇ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీతో పాటు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

లయన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తదానం చేయడం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని చింతలపూడి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జి.రాజేష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్, టూ వీలర్స్ ఫైనాన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో అజీమ్ ఛారిటీ సహకారంతో చింతలపూడి, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిల బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌లచే రక్తదాన శిబిరంను మంగళవారం లయన్స్ క్లబ్‌లో ఏర్పాటు చేశారు.

బుట్టాయగూడెం: రెడ్డి గణపవరం పంచాయతీ శివారు వీరభద్రపురం 36వ కోడ్ నెంబర్ సెంటర్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత ఉత్సాహపూరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు పాల్గొన్నారు. ఐసిడిఎస్, సిడిపిఒ బుట్టాయగూడెం వారి ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్‌వైజర్ జి.విజయ కుమారి పర్యవేక్షణలో ఈ వేడుకలు నిర్వహించామని సెంటర్ కార్యకర్త యు.నిర్మల తెలిపారు. ఇప్పలపాడు ఏకలవ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ తెల్లం బాలరాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ ఎస్ఎస్ శాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎంపిడిఒ, పంచాయతీ కార్యాలయం, మండలంలోని 21 పంచాయతీ కార్యాలయాలలో, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఏలూరు అర్బన్: భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం నేటి భారతీయుల కర్తవ్యమని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏలూరు సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాజ్యాంగానికి ప్రమాదం ముంచుకొచ్చిందని, దాన్ని రక్షించుకోవాల్సిన మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కె.విజయలక్ష్మి, కె.పోచమ్మ, వి.సాయిబాబు, సురేష్ పాల్గొన్నారు.

జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ సెంటర్ వద్ద ఆటోస్టాండ్ డ్రైవర్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుద్ధ సోమయ్య, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గోపి మాట్లాడుతూ నేడు తొలిసారిగా ఎర్రకోటపై జెండా ఎగరేయడానికి 10 లక్షలు అద్దెను చెల్లించాల్సిన పరిస్థితికి బిజెపి దిగజార్చిందన్నారు. ఎర్రకోటను కార్పొరేట్ కంపెనీకి లీజుకు ఇవ్వడం దేశద్రోహం కాదా అని ప్రశ్నించారు. కార్మికులు సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును కూడా హరించి వేసిందని కార్మికవర్గం అంతా దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఎఐటియుసి అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎఐటియుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ తెలిపారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జీలుగుమిల్లి: స్వాతంత్ర్య సమర యోధుల కలలను సాకారం చేసేందుకు మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపిపి కొర్స పోసమ్మ తెలిపారు. స్థానిక బస్ షెల్టర్ వద్ద ఆర్య వైశ్య సంఘం, వర్తక సంఘం, వెటర్నరీ ప్రాంతీయ ఆసుపత్రిలో ఎడి సాయి బుచ్చారవు, పిహెచ్‌సిలో డాక్టర్ గాయత్రి, సుష్మలు, బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ బి.పెద్దిరాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మల్లం వసంతరావు, వైస్ ఎంపిపి-2 ఉప్పల లలితా కుమారి, ఎంపిటిసి సున్నం సురేష్, నాయకులు సందా ప్రసాద్, కక్కిరాల రాము పాల్గొన్నారు.

టి.నరసాపురం : స్థానిక తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపిపి డి.లక్ష్మి, సొసైటీల్లో ఛైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచిలు, అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఉప్పులూరి ప్రసాద్ బాబు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, పిహెచ్‌సి వైద్యాధికారిణి జె.కల్పనారాణి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కె.సతీష్ కుమార్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.

మండవల్లి: పంచాయతీ, సచివాలయాల్లో సర్పంచిలు జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీ ఆశ్రమంలో, గ్రంథాలయం, మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయం, వెలుగు, విద్యాశాఖ, పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రంలో సహకార పరపతి సంఘాల వద్ద ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచిలు, ఎంపిటిసిలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతీ పౌరుడు తప్పనిసరిగా రాజ్యాంగాన్ని చదివి తెలుసుకొని, రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్ భాస్కరరావు తెలిపారు.

నూజివీడు రూరల్: ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ప్రధాన కూడళ్లు, గుర్రం గేటు, చారిత్రాత్మకమైన ఎర్రకోట వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పిజి సెంటర్లో


అవార్డు అందుకుంటున్న డిఎల్‌పిఆర్ఒ రాంబాబు

కృష్ణ యూనివర్సిటీ పరిధిలోగల డాక్టర్ ఎంఆర్ అప్పారావు పిజి సెంటర్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగ శైలజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

జంగారెడ్డిగూడెం: ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ ఎలిజా జాతీయ జెండాని ఎగరవేసి పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎంఎల్ఎ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పి.భవాని ప్రసాద్ పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి జ్యోతి జెండాను ఆవిష్కరించారు.

పలువురికి పురస్కారాలు

ముసునూరు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్యాలయంలో పనిచేస్తున్న కె.అర్జున్ రావుకు ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు డామా పిడి ఆధ్వర్యంలో అందుకున్నారు..

మండవల్లి: హౌసింగ్ శాఖలో ఎఇగా పనిచేస్తున్న వివిఎస్ శేఖర్ గృహ నిర్మాణంలో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు.

పెదపాడు : ఉత్తమ సేవలకు గుర్తింపుగా తహశీల్దార్ చేతుల మీదుగా వి.దావీదు రాజు, బివిఎల్ నారాయణ, పి.రాంబాబు, సిహెచ్ సుహాసిని, పి.మహేష్, ఉమ మహేష్, ఎస్.దుర్గ రావులు, విఆర్‌ఎ ప్రశాంతి, కంప్యూటర్ ఆపరేటర్ డి.రంగమ్మలకు అవార్డ్ ఇవ్వడమైనది.

నేరాలు - ఘోరాలు

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పట్టణంలోని బాపూనగర్‌లో గుణదల శిరీష(22) ఉరేసుకుని మంగళవారం మృతి చెందింది. చుట్టుపక్కల వారు సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దర్భగూడెంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆదూరి శ్రీను(28) కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు బోరున విలపిస్తున్నారు.

పలువురికి జిల్లాస్థాయి ప్రశంసాపత్రాలు



ప్రజాశక్తి - భీమడోలు

తహశీల్దార్ కార్యాలయానికి చెందిన డిప్యూటీ తహశీల్దార్ షేక్ షంషుద్దీన్, పొలస్థానపల్లి విఆర్ఒ సింహాచలం, జిల్లా అధికారుల సమక్షంలో ప్రశంసా పత్రాలను స్వీకరించారు. భీమడోలు ఎంపిడిఒ సిహెచ్ పద్మావతి దేవి, వ్యవసాయాధికారి ఉషారాణి, మండల పరిషత్ కార్యాలయ టైపిస్ట్ శ్రీనివాసరావు, గుండు గొలను పిహెచ్‌సికి చెందిన ఎంపిహెచ్ ఇఒ శ్రీనివాసరావు ప్రసంశా పత్రాలను స్వీకరించారు.


ఆగిరిపల్లి: మండల కేంద్రమైన ఆగిరిపల్లి ఎపిసిపిడిసిఎల్ లైన్‌మెన్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు గానూ, సింహాద్రి శోభన్‌బాబుకు విజయవాడలోని ఎపిసిపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ మురళీమోహన్ ప్రశాంస పత్రాన్ని అందజేశారు.

ముదినేపల్లి: విద్యుత్ శాఖకు సంబంధించి ఉమ్మడి కృష్ణాజిల్లా ఉత్తమ విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.నారాయణ అవార్డు అందుకున్నారు.

చింతలపూడి: ప్రగఢవరంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సిహెచ్ లక్ష్మిదేవి, జియస్ డబ్ల్యుయస్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శనకుగాను డా.లక్ష్మిషా ఐఎఎస్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

నూజివీడు రూరల్: ఇందిరా క్రాంతి పథకం ఎపిఎం దయ్యాల రాజశేఖర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

చాట్రాయి: ఏలూరు జిల్లా డిఎంహెచ్ఒ ఆఫీసు నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.ఆషా చేతులమీదుగా "బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు" జివి.రమణ అందుకున్నారు.


విజయవాడలో శోభవన్‌బాబుకు